క్లుప్తంగా

పెంచిన వేతనాలు చెల్లించాలి



హన్మకొండ అర్బన్: మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జక్కు రాజుగౌడ్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా ధర్మల రామ్మూర్తి ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మాలోతు శంకర్‌నాయక్, వైనాల విజయ, కవిత, ఇందిర, లక్ష్మి, ఐలయ్య, పద్మ, జనగాని లక్ష్మి, స్వరూప, తోకల రమ, అజ్మత్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

విప్లవోద్యమంలో చిరస్మరణీయులు



వరంగల్ చౌరస్తా: విప్లవోద్యమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకురాలు, శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాట యోధురాలు పైలా చంద్రక్క, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ ముక్తార్ పాషా.. చిరస్మరణీయులని పార్టీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు కొనియాడారు. వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ ప్రాంతంలో చంద్రక్క, ముక్తార్ పాషా సంస్మరణ సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బన్న నర్సింగం, ఎర్ర జయబాబు, బండి కుమారస్వామి, శంకర్, గంద్రతి హరిబాబు, గద్దల ప్రభాకర్ రాజు, శంకర్ లింగం, కృష్ణ, యాకయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.18 వేల వేతనం ఇవ్వాలి



హసన్‌పర్తి: ఆశ వర్కర్లకు నెలకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు సోమవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగగా, హసన్‌పర్తి తహసీల్ కార్యాలయం ఎదుట స్థానిక ఆశ వర్కర్లు చేపట్టిన శిబిరాన్ని ఉప్పలయ్య సందర్శించి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లా అశోక్, నాయకులు రాజేష్ పాల్గొన్నారు.

బల్దియాలో పోషణ మాసం



వరంగల్ అర్బన్: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటాయని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మాసోత్సవాల్లో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో జీడబ్ల్యూఎంసీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మెప్మా సిబ్బందికి సోమవారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి మేయర్ ప్రారంభించారు. అదనపు కమిషనర్ అనీష్‌రషీద్, టీపీఓ రాజేష్ కుమార్‌గౌడ్, డీఎంసీ రజిత రాణి, టీఎంసీ రమేష్, వైద్యులు జగన్మోహన చారి, హెచ్‌ఓడీ దుర్గాబాయి, క్యాంపు ఇన్‌చార్జ్ మైదం రాజు, జ్ఞానేశ్వర్ శ్రీదేవి, కవిత, కిరణ్మయి కుమారస్వామి, ఎస్‌ఐ శ్యామ్ రాజ్ పాల్గొన్నారు.

ఫార్మసిస్టుల పాత్ర కీలకం



కేయూ క్యాంపస్: హెల్త్ కేర్‌లో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వీ.కిషన్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.ప్రసాద్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో కిషన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ నర్సింహారెడ్డి, బీఓఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ స్వరూపరాణి, కళాశాల ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ప్రొఫెసర్ కృష్ణవేణి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ శాయోధ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

హసన్‌పర్తి: వ్యక్తిగత కక్షలను దృష్టిలో పెట్టుకుని తనను చంపుతానని మారణాయుధాలతో బెదిరింపులకు గురి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమరావతినగర్‌కు చెందిన రమేష్.. కేయూ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు అనిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

అన్నదానాలు.. ప్రత్యేక పూజలు

నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తులు నగర వ్యాప్తంగా ప్రత్యేక పూజలు చేస్తున్నారు. సోమవారం పలు గణేశుడి మండపాల్లో నిర్వాహకులు అన్నదానాలు చేశారు. అలాగే, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో హోమం చేస్తున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, రేవతి దంపతులు



నక్కలగుట్టలో అన్నదానం చేస్తున్న మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ రంజిత్ రావు



కాజీపేట బాపూజీనగర్‌లో మండపం వద్ద మాట్లాడుతున్న ఎంపీ దయాకర్



మడికొండ అంబేడ్కర్ భవనం వద్ద అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న జిల్లా రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు



దయానంద కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీపీసీసీ కార్యదర్శి ప్రకాశ్



వరంగల్: సాయిగణేష్ కాలనీలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



కాశిబుగ్గ: మహిళలు, చిన్నారులు వేస్తున్న ముగ్గులను పరిశీలిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



ఎక్సైజ్ రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ దిడ్డి నరేందర్‌ను సన్మానిస్తున్న నవయంగ్ యూత్ ప్రతినిధులు



కాజీపేట 62వ డివిజన్ రహమత్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



గణపతి ఉత్సవాల్లో భాగంగా భీమారంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న స్థానికులు



మట్టి గణపతులతో మామునూరు మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థులు



రంగశాయిపేట యాదవనగర్‌లో..



ప్రశాంత్‌నగర్‌లో కోలాటం ఆడుతున్న మహిళలు



హసన్‌పర్తి: గాంధీనగర్‌లో మహా అన్నదానంలో పాల్గొన్న పలు పార్టీలకు చెందిన నాయకులు

సంక్షిప్తంగా

విద్యార్థులకు గణిత పుస్తకాల పంపిణీ

మామునూరు: ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఆనంద బాబు ఆధ్వర్యంలో గణిత సూత్రాల పుస్తకాలను విద్యార్థులకు గణితశాస్త్ర నిపుణుడు ఎస్.మురళీధర్ సోమవారం పంపిణీ చేశారు. పసునూరి వజ్రయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ గట్టికొప్పుల కేదారి, ఉపాధ్యాయులు అలివేలు మంగ, రవి, కృష్ణ, రఘు, శివాజీ, శ్రీధర్, చందన, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

142 జీఓను రద్దు చేయాలి

హన్మకొండ అర్బన్: వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ప్రజలకు గొడ్డలి పెట్టులాంటి వైద్య ఆరోగ్య శాఖలోని జీఓ నంబర్ 142ను వెంటనే రద్దు చేయాలని జీఓ నంబర్ 142 రద్దు పోరాట సమితి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలోని డాక్టర్లు, పారా మెడికల్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను స్టీరింగ్ కమిటీ సభ్యులు సోమవారం కలిసి వినతి అందజేశారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు నెహ్రూ చంద్, యాదనాయక్, మాధవరెడ్డి, ప్రసాద్, సాంబయ్య, విద్యాసాగర్, సూపర్‌వైజర్ సాంబయ్య పాల్గొన్నారు.


రైళ్లు, రైల్వే స్టేషన్ శుభ్రత అందరి బాధ్యత

కాశిబుగ్గ: రైళ్లు, రైల్వే స్టేషన్ల శుభ్రత ప్రతీఒక్కరి బాధ్యత అని వరంగల్ రైల్వే స్టేషన్ మేనేజర్ బాలరాజు అన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలోని చెత్తా చెదారాన్ని ఏరివేశారు. అనంతరం కళాకారులు నాటిక, ర్యాలీలు నిర్వహించి స్వచ్ఛతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. సీసీఐ రాజగోపాల్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ మధు, సీటీఐ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రుణం మంజూరుపై మెప్మా పీడీకి ఫిర్యాదు

కాజీపేట: మహిళా పొదుపు సంఘం నుంచి తొలగించిన ఇద్దరు సభ్యులకు రూ.లక్ష 40 వేలు రుణం ఇప్పించిన ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం బాధ్యులు కోరారు. ఈమేరకు మెప్మా పీడీ భద్రునాయక్‌కు కాజీపేట పట్టణానికి చెందిన నెహ్రూ మహిళా పొదుపు సంఘం బాధ్యులు జ్యోతి, రాధిక సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే విచారణ జరిపించి డబ్బులు రికవరీ చేయించి బ్యాంకులో జమ చేయించాలని విజ్ఞప్తి చేశారు.

'సంరక్ష'లో గుండె వైద్య శిబిరం ప్రారంభం



కాశిబుగ్గ: వరంగల్ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వారం రోజుల పాటు కొనసాగనున్న ఉచిత గుండె వైద్య శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఆస్పత్రి గుండె వైద్య నిపుణులు డాక్టర్ శ్రవణ్‌కుమార్, డాక్టర్ మాధవి, కార్డియో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ దుస్సా, ఫిజీషియన్ అజిత్ మహమ్మద్ పాల్గొని ప్రజలకు గుండె పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 68 మందికి గుండె పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు.

బరుపాటి గోపికి డాక్టరేట్



రామన్నపేట: వరంగల్ ఏవీవీ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపి.. సైకాలజీ విభాగంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. సమ్ ఫ్యాక్టర్స్ రిలేటెడ్ టు ద అకడమిక్ అచీవ్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ అండ్ ప్రైవేట్ సెక్టార్, హైస్కూల్ అండ్ కాలేజీస్ స్టూడెంట్స్ అనే అంశంపై శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ సైకాలజీ విభాగం ప్రొఫెసర్ బాబురావు పర్యవేక్షణలో గోపి తన పీహెచ్‌డీ పూర్తి చేశారు.

కిరణ్‌గౌడ్‌కు టికెట్ కేటాయించాలి

కేయూ క్యాంపస్: రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరకాల శాసనసభ స్థానం నుంచి కాకతీయ యూనివర్సిటీ ఉద్యమకారుడు, విద్యార్థి నిరుద్యోగ గౌరవ అధ్యక్షుడు, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి సోల్తి కిరణ్‌గౌడ్‌కు టికెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంపత్ డిమాండ్ చేశారు. ఈమేరకు కేయూ మొదటి గేట్ వద్ద విద్యార్థి నిరుద్యోగ జేఏసీ సభ్యులు సోమవారం నినాదాలు చేశారు.

బెస్తం చెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు

ఖిలా వరంగల్: పడమరకోట అగర్త చెరువు వద్ద నగరపాలక, పలు శాఖల అధికారుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

గాన గాంధర్వుడికి ఘన నివాళి

హన్మకొండ: గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 3వ వర్ధంతిని హనుమకొండ హనుమాన్‌నగర్ -1లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు మొట్ల మనోహర్, కుమార్ రెడ్డి, సిరిమల్లె రాజయ్య, మాదారపు ఉదయ్ కిరణ్, రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, శ్రవణ్, వంశీ, రాంచందర్ పాల్గొన్నారు.

300 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలి

వరంగల్: తెలంగాణ ప్రభుత్వం కరెంటు చార్జీలు తగ్గించడంతో పాటు ప్రతీ దళిత కుటుంబానికి నెలకు 300యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంఘీ ఎలేందర్, జన్ను రవి డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పోచమ్మ మైదాన్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు.

20వ రోజుకు చేరిన విద్యార్థి జేఏసీ దీక్షలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై కేసులు పెట్టించి టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కొట్టించిన వీసీ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావును బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కేయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని దూరవిద్యా కేంద్రం ఆవరణలో చేపట్టిన దీక్షలు సోమవారం 20వ రోజుకు చేరుకున్నాయి.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

కాశిబుగ్గ: పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు తమ ఇంటిలో మొక్కలు నాటాలని 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ సూచించారు. డివిజన్ వాసులకు సోమవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటితోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం పుప్పాలగుట్టలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానాన్ని ప్రారంభించారు.

పైపులైన్ పనులు ప్రారంభం

కాశిబుగ్గ: పుప్పాలగుట్టలో రూ.9 లక్షల వ్యయంతో చేపట్టిన వాటర్ పైపులైన్ పనులను 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ సోమవారం ప్రారంభించారు.

తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు

వరంగల్: ముస్లిం డిక్లరేషన్ జేఏసీ అనే సంస్థ బీఆర్ఎస్‌పై చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, అలాంటి ప్రకటనలు ముస్లింలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని 21వ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ ఫుర్కాన్ అన్నారు. ఎల్‌బీనగర్ అబ్బాస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఈద్గా అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్, మాజీ కార్పొరేటర్ మహ్మద్ యాకూబ్‌పాషా, అజం బేగ్, మహమ్మద్ ముఖ్తార్, మహమ్మద్ ఫకృద్దీన్, ఖైద్ బాబాఅమీమ్, రషీద్, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

వేయిస్తంభాల గుడిలో కొనసాగుతున్న గణపతి ఉత్సవాలు

హన్మకొండ కల్చరల్: రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో శ్రీఉచ్ఛిష్ట గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం మూల మహాగణపతిని శ్రీలక్ష్మీగణపతిగా అలంకరించారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: ఏకాదశి సోమవారం సందర్భంగా మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు రాగిచేడు అభిలాష్‌శర్మ మంత్రోత్సరణల మధ్య ఉదయం మహా వైభవంగా ప్రాతఃకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామికి విశేష అలంకరణ చేసిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషభారతి, చైర్మన్ దువ్వ నవీన్, ధర్మకర్తలు ఓర్సు రాజు, బుర్ర సంధ్యారాణి, పెద్ది ప్రభాకర్, కుమారస్వామి, భక్తులు పాల్గొన్నారు.

శ్వేతార్క ఆలయంలో దర్బారు సేవ

కాజీపేట: కాజీపేట పట్టణంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో 32వ బ్రహ్మోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి. ఆలయంలో పుర ప్రముఖులతో పండితులు సోమవారం దర్బారు సేవ నిర్వహించారు.

ఆకట్టుకుంటున్న సిల్క్ ఎక్స్‌పో



హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని హోటల్ హరిత కాకతీయలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో నగరవాసులను ఆకట్టుకుంటోంది. జగదీశ్వర్ హస్తకళా ఎక్స్‌పో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పోలో సహజ నారపట్టు వస్త్రాలతో పాటు చేనేత పట్టు, కాటన్ చీరలు, డిజైనర్, ఎత్నిక్, వెస్టర్న్ వేర్, ఫ్యాషన్, జ్యూవలరీతో పాటు మరెన్నో ధ్రువీకృత శ్రేష్టమైన పట్టు ఉత్పత్తులు ప్రదర్శనలో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రదర్శన ఈనెల 27వ తేదీ వరకు కొనసాగుతుందని, దాదాపు 60 స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకుడు జయేష్ గుప్త తెలిపారు.

రాజ్యాధికారమే లక్ష్యం

హసన్‌పర్తి: రాజ్యాధికారమే లక్ష్యంగా గౌడ్ కులస్తులు ముందుకు సాగాలని సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ కన్వీనర్లు బొనగాని యాదగిరిగౌడ్, చిర్ర రాజుగౌడ్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 1న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించనున్న గౌడ గర్జన సభ వాల్‌పోస్టర్లను హసన్‌పర్తి మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏడు జనరల్ స్థానాల్లో ఒక స్థానాన్ని గౌడ్‌లకు కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లాల గణేష్, వడ్లకొండ వేణుగోపాల్, జనగాం శ్రీనివాస్‌గౌడ్, పులి శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌గౌడ్, బొనగాని కుమారస్వామి, సాంబయ్య, గంగాధర్, బొనగాని రఘుపతి, బొనగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్ జీవితం అనుసరణీయం




వరంగల్: నివాళులర్పిస్తున్న నాయకులు

కాశిబుగ్గ: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీవితం అనుసరణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. ఓసిటీలోని ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయంలో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ చిత్రపటానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ప్రదీప్‌రావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, సముద్రాల పరమేశ్వర్, మల్లాది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

వరంగల్: సామాన్య కుటుంబంలో జన్మించి ఓ శక్తిగా ఎదిగిన మహనీయుడు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ కొనియాడారు. ఎల్‌బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరమేశ్వర్, మార్టిన్ లూథర్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, సంగాని జగదీశ్వర్, రాజేందర్, ఉదయ్‌సింగ్ పాల్గొన్నారు.

దడవాయి యూనియన్ కమిటీ ప్రమాణ స్వీకారం



వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లోని దడవాయి యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ కన్వీనర్ నిమ్మాని నాంపల్లి తెలిపారు. ఈమేరకు మార్కెట్‌లోని దడవాయి యూనియన్ కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతో ఆయన సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో అధ్యక్షుడు దేవేందర్, ప్రధాన కార్యదర్శి సోల రవి, ఉపాధ్యక్షుడు బోనాల వీరన్న, సహాయ కార్యదర్శిగా తూర్పాటి రాంకిషన్, కోశాధికారి రంగు రవీందర్, కార్యవర్గ సభ్యులు శ్రీరాముల సదానందం, సూరినేని అశోక్, గోపిరెడ్డి కృష్ణ, జక్కుల సంపత్, కొండపల్లి చిరంజీవ కుమార్, పస్తం కొమురయ్య, శనిగరపు వినోద్ ఉన్నారు. మార్కెట్ కార్యదర్శి బీవీ.రాహుల్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జన్ను భాస్కర్, చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, రాజు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి



హన్మకొండ: నిరుద్యోగులు జీవితాలతో చెలగాటమడుతున్న టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు డిమాండ్ చేశారు. గ్రూప్ -1 పరీక్షలో రెండవసారి రద్దుకు కారణమైన టీఎస్‌పీఎస్సీ పాలక మండలిని రద్దు చేసి నూతన పాలక మండలిని నియమించాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేడ్కర్ కూడలిలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటేరు చక్రి, మంజుల మణి, నితీష్ కుమార్, అమ్మ సాంబయ్య, సూదనబోయిన సాంబయ్య, మేకల విష్ణు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత కారణంగానే గ్రూప్ -1 పరీక్షలు రద్దయ్యాయని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి విమర్శించారు. అందుకు బాధ్యులైన టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలని, నష్టపోయిన నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ అశోక జంక్షన్‌లో సోమవారం ఆందోళన చేశారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా గాదె లింగమూర్తి ఏకగ్రీవం



హన్మకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హనుమకొండ చౌరస్తా జీవన్‌లాల్ కాంప్లెక్స్‌లోని రెడిస్ కలర్ ల్యాబ్ అధినేత గాదె లింగమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల కోసం కుమార్‌పల్లిలోని ప్రకాశ్ ఫొటో స్టూడియోలో అభ్యర్థుల నుంచి సోమవారం నామినేషన్లను స్వీకరించారు. అధ్యక్ష పదవి రేసులో లింగమూర్తి మినహా ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో లింగమూర్తి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆమోదిస్తూ ఎన్నికల అధికారులు జయప్రకాష్, ధనుంజయరావు, కేశవమూర్తి ప్రకటించారు. మిగిలిన సంఘం కార్యవర్గ సభ్యుల ఎన్నిక అక్టోబర్ 1న జరగనుంది.